కేంద్ర మంత్రిని కలిసిన ఎమ్మెల్యే కాటిపల్లి

కేంద్ర హోంశాఖ మంత్రి అమిత్ షాను కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఢిల్లీలో గురువారం మర్యాదపూర్వకంగా కలిశారు. నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులు, పార్టీ స్థితిగతులపై చర్చించారు.
– కామారెడ్డి, ఫిబ్రవరి 15

కామారెడ్డి మున్సిపల్ కమిషనర్‌గా సుజాత

కామారెడ్డి, ఫిబ్రవరి 15 : కామారెడ్డి మున్సిపల్ కమిషనర్ దేవేందర్ మెదక్ జిల్లా రామాయంపేటకు బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో ఖమ్మం జిల్లా సత్తుపల్లి నుంచి సుజాత గురువారం బదిలీపై వచ్చి బాధ్యతలు తీసుకున్నారు. ఆమెకు కమిషనర్ చాంబర్‌లో మున్సిపల్ అధికారులు, సిబ్బంది పుష్పగుచ్ఛం అందజేశారు.

సోషల్ మీడియాలోని వదంతులు నమ్మవద్దు

మాచారెడ్డి, ఫిబ్రవరి 15 : పిల్లల కిడ్నాప్‌పై సోషల్ మీడియాలో వస్తున్న వదంతులను నమ్మవద్దని ఎస్సై శ్రీనివాస్‌గౌడ్ కోరారు. పోలీస్ స్టేషన్‌లో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామాల్లోకి ఎవరైనా కొత్త వ్యక్తులు వస్తే వారు పిల్లలను ఎత్తుకుపోయే కిడ్నాపర్లని దాడులకు పాల్పడడం నేరమన్నారు. అనుమానాస్పదంగా కనిపిస్తే 'డయల్ 100' కు సమాచారం ఇవ్వాలని సూచించారు. దాడులకు పాల్పడిన వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఫేక్ వీడియోలు, ఫొటోలు వైరల్ చేసిన వ్యక్తులపై నిఘా పెట్టినట్లు తెలిపారు. పిల్లల కిడ్నాప్‌లు అనేది పుకారేనని తెలిపారు. పోలీసులు అన్ని రకాలుగా ప్రజలకు అండగా ఉంటామని అన్నారు.

మాపై నిందలు తగదు : ట్రాన్స్‌జెండర్లు

బాన్సువాడ టౌన్, ఫిబ్రవరి 15 : కొందరు కావాలనే ట్రాన్స్‌జెండర్లుగా మారువేషాల్లో వచ్చి చిన్నారులను కిడ్నాప్ చేస్తున్నారని, అలాంటి వారి మూలంగా నిజమైన ట్రాన్స్‌జెండర్లు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ట్రాన్స్‌జెండర్ల సంఘం జిల్లా అధ్యక్షురాలు స్వప్న అన్నారు. బాన్సువాడలోని అతిథి గృహంలో గురువారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ట్రాన్స్‌జెండర్లు మాట్లాడారు. తల్లిదండ్రులు, కుటుంబానికి దూరంగా బతుకుతున్న తాము వేరే కుటుంబాల పిల్లల్ని ఎందుకు ఎత్తుకెళ్తామన్నారు. ఈ విషయాన్ని ప్రజలు గమనించక తమపై దాడులు చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. తమకు ప్రభుత్వం నుంచి వచ్చిన ఆధార్‌కార్డు ఉందని, అనుమానం వచ్చిన వెంటనే కార్డును చూపించమని అడగండని వారు కోరారు. జిల్లా కార్యదర్శి సరస్వతి, మున్నీ, రాధ, ఇషిక, రేష్మిక, ప్రవళిక, మానస, నందిని పాల్గొన్నారు.

నర్సరీ పరిశీలన

నస్రుల్లాబాద్/రాజంపేట, ఫిబ్రవరి 15 : మండలంలోని అంకోల్ క్యాంపు నర్సరీని ఎంపీవో రాము గురువారం పరిశీలించారు. ఈ సందర్భంగా మొక్కలు ఎండిపోకుండా ప్రతిరోజూ నీరు పట్టాలని సిబ్బందికి సూచించారు. మొలకెత్తని మొక్కల స్థానంలో కొత్త మొక్కలు నాటాలన్నారు. కార్యక్రమంలో గ్రామ కార్యదర్శి నవీన్, టీఏ సాయిలు పాల్గొన్నారు. రాజంపేటతోపాటు పొందుర్తిలో ఉన్న నర్సరీలను పీడీ పద్మజారాణి ఏపీడీ వామన్‌రావుతో కలిసి పరిశీలించారు.

ఘనంగా సేవాలాల్ జయంతి

- పాల్గొన్న స్థానిక ప్రజాప్రతినిధులు
- పలు గ్రామాల్లో భోగ్ భండార్, ర్యాలీలు, నైవేద్యాలు సమర్పించిన భక్తులు

నిజాంసాగర్‌లో సేవాలాల్ జయంతి వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు

బిచ్కుందలో సేవాలాల్ జయంతిని నిర్వహిస్తున్న గిరిజనులు

నిజాంసాగర్/బిచ్కుంద/ మద్నూర్/ ఎల్లారెడ్డి/ పిట్లం/ రామారెడ్డి/నస్రుల్లాబాద్/మాచారెడ్డి/బాన్సువాడ, ఫిబ్రవరి 15: గిరిజనుల ఆరాధ్య దైవం శ్రీ సంత్ సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి వేడుకలు జిల్లాలో గురువారం ఘనంగా నిర్వహించారు. నిజాంసాగర్, తున్కిపల్లిలో నిర్వహించిన సేవాలాల్ మహరాజ్ జయంతి వేడుకల్లో జుక్కల్ ఎమ్మెల్యే తోట లక్ష్మీకాంతా రావు, మాజీ జడ్పీటీసీ జయప్రదీప్, మాజీ వైస్ ఎంపీపీ మల్లికార్జున్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు ఆకాశ్ పాల్గొన్నారు. బిచ్కుంద మండలం బద్రల్ తండాలో ఎంపీపీ అశోక్ పటేల్, మాజీ జడ్పీటీసీ కమల్ కిశోర్ పాల్గొన్నారు. భవానీమాత, సేవాలాల్ మహరాజ్ ఆలయాల వద్ద పూజలు చేశారు. మద్నూర్ మండలంలోని గోజేగావ్, నాగిరెడ్డిపేట్ మండలంలోని అన్ని గిరిజన గ్రామాల్లో సేవాలాల్ జయంతిని ఘనంగా నిర్వహించారు. పల్లెబొగుడ తండాలో వేడుకలు నిర్వహించగా.. జడ్పీటీసీ మనోహర్ రెడ్డి పాల్గొని వారికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం రూ. లక్షతో ఏర్పాటు చేసిన హైమాస్ట్ లైట్లను ప్రారంభించారు. నిజాంసాగర్ మండలంలోని గిర్నితండాలో సేవాలాల్ మహరాజ్ 285వ జయంతి ఘనంగా నిర్వహించారు. ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా భోగ్ భండార్ నిర్వహించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ప్రత్యేకంగా తయారు చేసిన నైవేద్యాన్ని సమర్పించారు. పిట్లంలోని అంబేద్కర్ చౌరస్తా, పోతిరెడ్డిపల్లి, గౌరారంతండా, సిద్ధాపూర్‌తండా, కారేగాంతండా, తిమ్మానగర్ తండాల్లో గిరిజనులు సేవాలాల్ మహరాజ్ మందిరం ఎదుట భోగ్ భండార్ నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం నైవేద్యాలు సమర్పించారు. రామారెడ్డి మండలంలోని గోకుల్‌తండాలో సేవాలాల్ విగ్రహానికి ఆలయ పూజారులు పాలతో అభిషేకం చేసి, పూలతో అలంకరించారు. అనంతరం నిర్వహించిన భోగ్‌భండార్ కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు. నస్రుల్లాబాద్‌లోని గిరిజన గురుకుల పాఠశాలలో గురు వారం సేవాలాల్ మహరాజ్ జయంతిని నిర్వహించారు. మండల కేంద్రంలోని గిరిజన పాఠశాల నుంచి బస్టాండ్ వరకు ర్యాలీ నిర్వహించారు. మండలంలోని లింగంపల్లి తండా గ్రామం నుంచి నస్రుల్లాబాద్ వరకు బైక్ ర్యాలీ నిర్వహించా రు. కార్యక్రమంలో బంజారా నాయకులు గోపాల్, సవాయ్, లోక్య, పీర్యా, దేవీసింగ్ పాల్గొన్నారు. బాన్సువాడ, మాచారెడ్డి మండలంలోని గజ్యానాయక్‌తండా ఎక్స్‌రోడ్, కాకులగుట్ట తండా, సోమార్‌పేట, బంజపల్లి, ఎల్లంపేట గ్రామాల్లో సేవాలా ల్ జయంతిని నిర్వహించారు. కామారెడ్డి లోని సాందీపని డిగ్రీ కళాశాలలో సంత్ సేవాలాల్ జయంతిని నిర్వహించారు. కళాశాల ప్రిన్సిపాల్ సాయిబా బా, అకడమిక్ ప్రిన్సిపాల్ మనోజ్, అధ్యాపకులు మమత, భూక్యా రాజు, అధ్యాపక బృందం తదితరులు పాల్గొన్నారు.

కాకులగుట్టతండాలో జెండా ఊపి ర్యాలీ ప్రారంభిస్తున్న గిరిజనులు

నస్రుల్లాబాద్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బంజారాలు

పిట్లంలో సేవాలాల్ జయంతి నిర్వహిస్తున్న గిరిజనులు

పార్లమెంట్ ఎన్నికల్లో పారదర్శకంగా పనిచేయాలి

కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

కామారెడ్డి, ఫిబ్రవరి 15 : వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఫ్లయింగ్ స్క్వాడ్ టీములు పారదర్శకంగా పని చేయాలని కలెక్టర్ జితేశ్ వీ పాటిల్ అన్నారు. కామారెడ్డి కలెక్టరేట్‌లోని ఎన్ఐసీ గదిలో జిల్లా ఎస్ఎస్‌టీ, ఎఫ్ఎస్‌టీ టీములకు జాతీయ స్థాయిలో గురువారం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. పార్లమెంట్ ఎన్నికల్లో మద్యం, డబ్బు, సరుకుల పంపిణీ జరిగినప్పుడు ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీ బృందాలకు సమాచారం వచ్చిన వెంటనే వెళ్లి పట్టుకోవాలని సూచించారు. ఎన్నికల్లో రూ.50 వేలకు మించి ఆధారాలు లేని డబ్బులను సీజ్ చేయాలని చెప్పారు. రూ.10 లక్షలకు మించి డబ్బులు దొరికితే ఆదాయ పన్ను శాఖ అధికారులకు అప్పగించాలని తెలిపారు. ఎన్నికల్లో అక్రమాల నివారణకు ఎఫ్ఎస్‌టీ, ఎస్ఎస్‌టీలు కృషి చేయాలని కోరారు. ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో కామారెడ్డి ఆర్డీవో రఘునాథరావు, ఎల్లారెడ్డి ఆర్డీవో ప్రభాకర్, కామారెడ్డి తహసీల్దార్ జనార్దన్, అధికారులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న కలెక్టర్ జితేశ్ వీ పాటిల్

మోటర్ సైకిల్ పైనుంచి పడి యువకుడి మృతి

బాన్సువాడ రూరల్, ఫిబ్రవరి 15 : బాన్సువాడ మండలం కొల్లూరు గ్రామానికి చెందిన రాము(23) బుధవారం రాత్రి ప్రమాదవశాత్తు మోటర్ సైకిల్ పైనుంచి పడి మృతి చెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. కొల్లూరు గ్రామానికి చెందిన రాము, లక్ష్మణ్ ఇద్దరు కవల పిల్లలు. బుధవారం సాయంత్రం పని నిమిత్తం మోటర్ సైకిల్‌పై బాన్సువాడకు వెళ్లి తిరిగి కొల్లూరు గ్రామానికి వస్తున్నారు. ఇటుకబట్టి సమీపంలో ఎదురుగా వస్తున్న వాహనాన్ని తప్పించబోయి వాహ నం అదుపు తప్పి కిందపడ్డారు. ప్రమాదంలో రాము మృతి చెందగా, లక్ష్మణ్‌కు స్వల్ప గాయాలు అయ్యాయి. కేసు నమోదు చేసుకొని, మృతదేహాన్ని శవ పంచనామా నిమిత్తం బాన్సువాడ ప్రభుత్వ ఏరియా దవాఖానకు తరలించినట్లు పోలీసులు వివరించారు.

రాజంపేటలో ఫిర్యాదుల పెట్టె ఏర్పాటు

రాజంపేట్, ఫిబ్రవరి 15 : మండల కేంద్రంలో కామారెడ్డి ఎమ్మెల్యే కాటిపల్లి వెంకట రమణారెడ్డి ఆదేశాల మేరకు బీజేపీ మండల అధ్యక్షుడు గంగారెడ్డి, మండల జనరల్ సెక్రటరీ శ్రీను ఆధ్వర్యంలో రాజంపేట గ్రామ అధ్యక్షుడు గుర్రాల రాము గురువారం ఫిర్యాదుల పెట్టెను ప్రారంభించారు. కార్యక్రమంలో నాయకులు మనోహర్ రెడ్డి, స్వామి, రాజిరెడ్డి, నాగరాజు, నర్సింహులు, రాజు, ప్రవీణ్, సుమన్, సతీశ్, సందీప్, వేణు, నాగరాజు పాల్గొన్నారు.

డిప్యూటీ తహసీల్దార్‌గా రోజా

భిక్కనూరు, ఫిబ్రవరి 15 : భిక్కనూరు డిప్యూటీ తహసీల్దార్‌గా రోజా బాధ్యతలు స్వీకరించారు. భిక్కనూరులో డిప్యూటీ తహసీల్దార్ పని చేసిన అనూష నర్సింగికు బదిలీ అయ్యారు. ఆమె స్థానంలో రోజాను నియమించారు.

అన్నదానంలో పాల్గొన్న రెరా చైర్మన్

కామారెడ్డి, ఫిబ్రవరి 15 : జిల్లా కేంద్రంలో బాంబేక్లాత్ హౌస్ ఆధ్వర్యంలో గురువారం నిర్వహించిన అన్నదానం కార్యక్రమంలో రెరా చైర్మన్ సత్యనారాయణ పాల్గొన్నారు. తన చిన్ననాటి స్నేహితుడు బాంబేక్లాత్ హౌస్ యజమాని వీటీ లాల్‌ను కలిసి అన్నదానంలో పాల్గొన్నారు.

రోగులకు పండ్ల పంపిణీ

రాజంపేట్/బీబీపేట్/దోమకొండ, ఫిబ్రవరి 15 : ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా గురువారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో కాంగ్రెస్ రాజంపేట మండల నాయకులు రోగులకు పండ్లు పంపిణీ చేశారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు యాదవరెడ్డి, కిసాన్ సెల్ అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, రాజంపేట పట్టణ ఉపాధ్యక్షుడు చంద్రం, ఇమ్రాన్, షాదుల్, నర్సింహులు, రాజిరెడ్డి తదితరులు పాల్గొన్నారు. దోమకొండ, బీబీపేట్‌లోని ప్రభుత్వ దవాఖానల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు రోగులకు పండ్లు, బ్రెడ్లను పంపిణీ చేశారు.

రాజంపేట సొసైటీ డైరెక్టర్ ఏకగ్రీవ ఎన్నిక

రాజంపేట్, ఫిబ్రవరి 15 : రాజంపేట సొసైటీ రెండో డైరెక్టర్ కోతి గంగయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. ఆ స్థానం ఎన్నికకు డీసీవో సర్క్యులర్ జారీ చేశారు. దీంతో రాజంపేటకు చెందిన బాలయ్య పేరును రైతులు ప్రతిపాదించగా బరిలో ఒక్కరే నిలవడంతో డైరెక్టరుగా ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ సందర్భంగా సొసైటీలో పాలకవర్గ సభ్యులు ఆయనను శాలువాతో సన్మానించారు.

ఆశ కార్యకర్తల సమ్మె నోటీసు

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 15 : కార్మిక, ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తున్న కేంద్ర ప్రభుత్వ తీరును నిరసిస్తూ ఈ నెల 16న నిర్వహించనున్న గ్రామీణ బంద్‌లో తాము పాల్గొననున్నట్లు ఆశ వర్కర్లు తెలిపారు. ఈ మేరకు వారు మండలంలోని మత్తమాల గ్రామంలో డాక్టర్ శరత్ కుమార్‌కు సమ్మె నోటీసును గురువారం అందజేశారు. మత్తమాల పీహెచ్‌సీ పరిధిలో పనిచేసే ఆశ వర్కర్లందరూ సమ్మెలో పాల్గొంటారని తెలిపారు.

సీసీ రోడ్డు పనులకు భూమిపూజ

డోంగ్లీ, ఫిబ్రవరి 15: మండలంలోని కుర్లా గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు.గ్రామాభివృద్ధి కోసం స్థానిక ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు రూ. 5 లక్షల నిధులు మంజూరు చేశారని స్థానిక నాయకులు తెలిపారు. కార్యక్రమంలో వర్క్ ఇన్‌స్పెక్టర్ దేవీదాసు, నాయకులు నగేశ్ పటేల్, మోహన్ తదితరులు పాల్గొన్నారు.

మహ్మద్‌నగర్‌లో..

నిజాంసాగర్, ఫిబ్రవరి 15: మహ్మద్‌నగర్ మండల కేంద్రంలోని పలు కాలనీల్లో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. గ్రామంలో సీసీ రోడ్డు నిర్మాణ పనుల కోసం ఎమ్మెల్యే లక్ష్మీకాంతారావు రూ.10 లక్షల నిధులు మంజూరుచేసినట్లు స్థానికులు తెలిపారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఆకాశ్, తోట రాజు, సత్తయ్య, మోహన్, రామాగౌడ్, దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ పాఠశాల సందర్శన

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 15 : నాగిరెడ్డిపేట మండలంలోని అచ్చయపల్లి గ్రామంలో ఎస్సీ కమ్యూనిటీ హాలులో కొనసాగుతున్న ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలను జడ్పీటీసీ మనోహర్ రెడ్డి గురువారం సందర్శించారు. పాఠశాలలో కేవలం పది మంది విద్యార్థులు మాత్రమే ఉండడంపై ఉపాధ్యాయురాలిని ప్రశ్నించారు. పాఠశాల భవనం పూర్తిగా పాడైపోయిందని, దీంతో కమ్యూనిటీ హాలులో పాఠశాలను నడుపుతున్నామని ఆమె వివరించారు. పాఠశాల నూతన భవన నిర్మాణం కోసం వెంటనే నిధులు మంజూరుచేయాలని జడ్పీటీసీ ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని కోరారు.

ఇంటిగ్రేటెడ్ పోలీసు చెక్‌పోస్టు సేవలు ప్రారంభం

కామారెడ్డి, ఫిబ్రవరి 15 : కామారెడ్డి మున్సిపల్ పరిధిలోని టేక్రియాల్ ఎక్స్ రోడ్ వద్ద ఇంటిగ్రేటెడ్ పోలీస్ చెక్‌పోస్టును ఎస్పీ సింధూశర్మ గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. చాలా కాలంగా నిరూపయోగంగా ఉన్న ఇంటిగ్రేటెడ్ పోలీసు చెక్‌పోస్టుకు అవసరమైన మరమ్మతులు చేసినట్లు తెలిపారు. రహదారి భద్రత, రోడ్డు ప్రమాదాల నివారణకు చెక్ పోస్టును ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ఈ చెక్ పోస్టును కామారెడ్డి రూరల్ సీఐ ఆధ్వర్యంలో పర్యవేక్షిస్తారన్నారు. ఎన్‌హెచ్ 44 పోలీసు పెట్రోల్ వాహనం అధికారులు కూడా ఇక్కడ అందుబాటులో ఉంటూ కామారెడ్డి జిల్లా పరిధిలో ప్రమాదాల నివారణకు కృషి చేస్తారని తెలిపారు. కార్యక్రమంలో ట్రెయినీ ఐపీఎస్ ఎంఎస్ కాజల్ సింగ్, అడిషనల్ ఎస్పీకే.నరసింహారెడ్డి, డీఎస్పీలు ప్రకాశ్, శ్రీనివాస్, మదన్‌లాల్, ఎస్సీ ఇన్‌స్పెక్టర్లు, సీఐలు తదితరులు పాల్గొన్నారు.

చెక్‌పోస్టు ప్రారంభోత్సవ శిలాఫలకాన్ని ఆవిష్కరిస్తున్న ఎస్పీ సింధూశర్మ

పౌష్టికాహారం అందజేత

నిజాంసాగర్, ఫిబ్రవరి15: మండల కేంద్రంలోని బంజారా హిల్స్, బంజపల్లి కాలనీలో ఉన్న అంగన్‌వాడీ కేంద్రాల్లో చిన్నారులకు గురువారం పౌష్టికాహారం (విటమిన్ 'ఏ') పంపిణీ చేశారు. చిన్నారులకు ఆరోగ్య కార్యకర్తలు ఎలిజిబెత్, సునీత, అంగన్‌వాడీ టీచర్ అనిత విటమిన్ 'ఏ' మాత్రలను అందజేశారు. విటమిన్ 'ఏ' మాత్రలతో చిన్నారులు సంపూర్ణ ఆరోగ్యంగా ఉంటారని, తప్పనిసరిగా వేయించాలని తల్లిదండ్రులకు సూచించారు. కార్యక్రమంలో ఆశ కార్యకర్త పార్వతీ తదితరులు పాల్గొన్నారు.

రామారెడ్డిలో..

రామారెడ్డి, ఫిబ్రవరి15: రామారెడ్డి మండల కేంద్రంలోని అంగన్‌వాడీ కేంద్రంలో పీహెచ్‌సీ సూపర్‌వైజర్ జానకీ ఆధ్వర్యంలో చిన్నారులకు విటమిన్ 'ఏ' ద్రావణం అందజేశారు. కార్యక్రమంలో ఏఎన్ఎం మహేశ్వరి, అంగన్‌వాడీ టీచర్ మాధవి, ఆశ కార్యకర్త శాంత, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

వీరభద్రుని ఆలయం వద్ద అగ్నిగుండాలు

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 15: మండలంలోని మౌలాన్‌ఖేడ్ గ్రామ శివారులోని వీరభద్రుని ఆలయం వద్ద గురువారం ఉదయం అగ్నిగుండాల కార్యక్రమాన్ని నిర్వహించారు. అగ్నిగుండాల వద్ద ఆలయ పూజారి సంగమేశ్వరప్ప ఆధ్వర్యంలో పూజలు నిర్వహించగా.. భక్తులు తలస్నానం చేసి తడిబట్టలతో అగ్నిగుండాలను దాటారు. వీరహభద్రుని నామస్మరణతో ఆలయ పరిసరాలు మార్మోగాయి. కార్యక్రమంలో హనుమంతప్ప గురుస్వామి, చెన్న సతీశ్, చెన్న లక్ష్మణ్, ఎల్లారెడ్డి మౌలాన్‌ఖేడ్ గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొన్నారు.

ఆలయం వద్ద అగ్నిగుండాలను దాటుతున్న భక్తులు

సోమరేగడి తండా నుంచి మొదటి పోలీసు.. అనంత్

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 15 : మండంలోని సోమరేగడి తండా నుంచి మొదటి సారిగా పోలీసు ఉద్యోగానికి అజ్మేర అనంత్ ఎంపికైనట్లు గ్రామస్తులు గురువారం తెలిపారు. గ్రామం నుంచి పోలీసు ఉద్యోగానికి ఇప్పటి వరకు ఎవరూ ఎంపిక కాలేదని, మొదటి పోలీసు అనంత్ మాత్రమేనని పేర్కొన్నారు. అనంత్ ఎంపికైనట్లు బుధవారం అపాయింట్‌మెంట్ లెటర్ వచ్చినట్లు తెలిపారు. కానిస్టేబుల్‌గా ఎంపికైన అనంత్‌ను గ్రామస్తులు అభినందించారు.

యూనియన్‌కు స్థలం ఇప్పించాలని వినతి

మద్నూర్, ఫిబ్రవరి15: మండలకేంద్రంలో తమకు రెండు గుంటల స్థలం ఇప్పించాలని కోరుతూ నాయబ్ తహసీల్దార్ భరత్‌కు డ్రైవర్స్ యూనియన్ నాయకులు గురువారం వినతిపత్రం అందజేశారు. యూనియన్‌లో 80 మంది సభ్యులు ఉన్నారని, స్థలం కేటాయిస్తే కార్యాలయం ఏర్పాటు చేసుకుంటామని తెలిపారు. వినతిపత్రం ఇచ్చిన వారిలో మఖ్దుమ్, నాగేశ్, అజర్, హన్మాండ్లు, దేవీదాస్, యూసుఫ్, చందు, హైమద్, విక్రమ్ తదితరులు ఉన్నారు.

రేపటి వరకే 'గృహజ్యోతి'వివరాల సేకరణ

ఎల్లారెడ్డి, ఫిబ్రవరి 15 : రాష్ట్ర ప్రభుత్వం త్వరలో అమలుచేయనున్న గృహజ్యోతి పథకం కోసం దరఖాస్తుదారులు ఈ నెల 17 వరకు వారి వివరాలు అందజేయాలని ఎల్లారెడ్డి ట్రాన్స్‌కో డీఈఈ గణేశ్ అన్నారు. గురు వారం ఆయన ఎల్లారెడ్డిలో వినియోగదారుల వివరాలు సేకరించిన అనంతరం మాట్లాడారు. ప్రతి గృహ యజమాని ఆధార్ నంబర్‌తో పాటు ప్రజా పాలన దరఖాస్తు, ఫోన్ నంబర్ల వివరాలు ఇవ్వాలని ఆయన కోరారు.

గౌడ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

పిట్లం, ఫిబ్రవరి 15: జైగౌడ ఉద్యమ నూతన సంవత్సర క్యాలెండర్‌ను జిల్లా గౌడసంఘం ఉపాధ్యక్షుడు ఖానాపూర్ నర్సాగౌడ్ మండలకేంద్రంలో గురువారం ఆవిష్కరించారు. కార్యక్రమంలో జిల్లా గౌడసంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ మురళీగౌడ్, సభ్యులు శ్రీనివాస్ గౌడ్, సిద్దాగౌడ్, ప్రకాశ్‌గౌడ్, లక్ష్మాగౌడ్, నవాబ్ శ్రీనివాస్‌గౌడ్త దితరులు పాల్గొన్నారు.

వెల్లుట్లలో ఈజీఎస్ గ్రామసభ

సభకు హాజరైన జీపీ కార్యదర్శి, కూలీలు

ఎల్లారెడ్డి రూరల్, ఫిబ్రవరి 15: మండలంలోని వెల్లుట్ల పంచాయతీ కార్యాలయంలో గురువారం ఈజీఎస్ గ్రామ సభ నిర్వహించారు. సభలో 2023-2024 సంవత్సరంలో చేపట్టిన ఉపాధిహామీ పనులు, చెల్లింపుల వివరాలపై చర్చించారు. సమావేశంలో పంచాయతీ కార్యదర్శి కృష్ణ, ఉపాధి కూలీలు, గ్రామస్తులు పాల్గొన్నారు.

విద్యార్థులకు పరీక్ష ప్యాడ్‌ల పంపిణీ

రామారెడ్డి, ఫిబ్రవరి 15: ప్రభుత్వ సలహాదారుడు షబ్బీర్ అలీ జన్మదినం సందర్భంగా మండలంలోని వివిధ గ్రామాలోని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు పరీక్షా ప్యాడ్‌లు,ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో రోగులకు పండ్లను జడ్పీటీసీ, నారెడ్డి ట్రస్టు వ్యవస్థాపకుడు మోహన్‌రెడ్డి గురువారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో విండో వైస్ చైర్మన్ అమ్ముల పశుపతి, గిద్ద ఎంపీటీసీ మెగుళ్ల ప్రవీణ్‌గౌడ్, కుమ్మరి శంకర్ తదితరులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIEDS క్లాసిఫైడ్స్

WANTED

★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్: 6K. Ph: 9640468899 / 9640258899.
NT-319437

CHANGE OF NAME

★I, JAIDI GANGU, R/o. H.No. 2-83, Jakranpally, Nizamabad-503 175, TS. Changed My Name to JAIDI VIJAYA, W/o. Jaidi Narsaiah.
NT-311760

PASSPORT MISSING

★I MANNE VISHAL S/o MANNE RAMESH R/o.H.No: 1-118, SC Wada, Vill :Waddiyat , Mdl:Morthad, Nizamabad, నా యొక్క ఒరిజినల్ పాస్‌పోర్టు నెం. W4087782 గలది Waddiyat నుండి Morthadకు బైక్‌పై వెళ్లుచుండగా మార్గమధ్యలో పడిపోయినది. ఎవరికైన దొరికిననూ సంప్రదించగలరు. సెల్ : 90104 91894
NTZ-324525

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
4 లైన్ల క్లాసిఫైడ్స్ 200/- మాత్రమే,
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
"పేరు మార్పిడి" ప్రకటన
4 లైన్లకు 250/-
ప్రతి అదనపు లైనుకు 50/- మాత్రమే
GST వర్తించును

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

సోషల్ మీడియా వందతులను నమ్మొద్దు

పిట్లం బస్టాండ్ ప్రాంగణంలో ప్రయాణికులకు అవగాహన కల్పిస్తున్న పోలీసులు

పిట్లం, ఫిబ్రవరి 15: ఇటీవల సోషల్ మీడియాలో కిడ్నాపర్లు గ్రామాల్లో సంచరిస్తున్నారని, చిన్నారులను ఎత్తుకెళ్తున్నారని వస్తున్న వదంతులను నమ్మవద్దని హెడ్‌కానిస్టేబుల్ సాయాగౌడ్ అన్నారు. గురువారం ఆయ మండలకేంద్రంలోని ఆర్టీసీ బస్టాండు ప్రాంగణంలో ఎస్సై నిరేశ్ ఆదేశాల మేరకు కిడ్నాప్‌లపై వస్తున్న వదంతులు, ఆరోపణల గురించి వివరించారు. పోలీసు సిబ్బంది బుచ్చయ్య, మహేందర్ పాల్గొన్నారు.

అధికారులు, ప్రజాప్రతినిధులకు సన్మానం

నిజాంసాగర్, ఫిబ్రవరి 15: మండలంలోని వెల్గనూర్ గ్రామంలో గురువారం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలానికి కొత్తగా వచ్చిన ఎస్సై సుధాకర్, ప్రత్యేకాధికారి యూనుస్‌ను గ్రామస్తులు గురువారం సన్మానించారు. కార్యక్రమంలో మండల సర్పంచుల సంఘం మాజీ అధ్యక్షుడు రమేశ్ గౌడ్, గ్రామ పెద్దలు, నాయకులు ఆనంద్‌కుమార్, హన్మంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

'డీఎస్ఆర్' వ్యవస్థాపకుడికి..

నిజాంసాగర్, ఫిబ్రవరి15: సేవా కార్యక్రమాలు చేస్తున్న డీఎస్ఆర్ ఫౌండేషన్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్రీనివాస్‌రెడ్డిని మహ్మద్‌నగర్ మండలంలోని తున్కిపల్లి, బుర్గుల్‌కు చెందిన గ్రామస్తులు, నాయకులు గురువారం ఘనంగా సన్మానించారు. ఫౌండేషన్ ఆధ్వర్యంలో పలు సేవా కార్యక్రమాలు కొనసాగిస్తు ఆదర్శంగా నిలుస్తున్నారని పలువురు వక్తలు పేర్కొన్నారు. అనంతరం పదవీకాలం ముగిసిన తున్కిపల్ల